

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 12-1-2026 పేజీలు : 15

## రచ్చకెక్కిన హస్తం పార్టీ విభేదాలు

సభ సాక్షిగా ఇద్దరు అధికార పార్టీ నేతల వాగ్వాదం

- ఒక నాయకుడి పై చేయి చేసుకున్న మరో నాయకుడు

పార్టీ ప్రతిష్ట భంగం కలిగించేలా ఇద్దరు నాయకుల ప్రవర్తన

గోదావరిఖని , జనవరి 11 (ప్రజా జ్యోతి):
గోదావరిఖనిలో ఆదివారం జరిగిన బహిరంగ సభ అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.మంత్రుల ప్రసంగాలు ముగిసిన వెంటనే స్టేజీపై ఉన్న ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.చివరకు ఘర్షణకు దారితీసింది.ఒక నాయకుడిపై మరో నాయకుడు చేయి కూడ చేసుకున్నాడు.ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ విషయంలో ఇద్దరు నేతల మధ్య విభేదాలు తలెత్తాయి.సభా వేదికపైనే ఈ స్థాయిలో ఉద్రిక్తతలు నెలకొనడం పార్టీ శ్రేణులను,ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది.

## ప్రజల జీవన ప్రమాణాల పెంపుకే

# ప్రజా ప్రభుత్వం

రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

రామగుండంలో రూ. 600 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం

లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పట్టాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 11 (ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలోని సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ఆయన మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మరియు స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి రామగుండంలో పర్యటించారు. ఈ సందర్భంగా సుమారు రూ. 600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, 494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వం రామగుండం జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, గత పాలకులు పేదలను విస్మరించారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. ప్రతి సోమవారం ఈ ఇండ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేస్తున్నామన్నారు. 96 లక్షల కుటుంబాలకు ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామని, 52 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. రామగుండం అభివృద్ధికి పెద్దపీటస్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విన్నపం మేరకు రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని భట్టి విక్రమార్క ప్రకటించారు. సింగరేణి సంస్థను కాపాడుకుంటామని, కార్మికులకు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు రూ. కోటి ప్రమాద బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ న్యాయం: మంత్రుల హామీమంత్రి...

మిగతా 7లో...

## హైదరాబాద్‌లా రామగుండంను

# తీర్చిదిద్దుతాం

అభివృద్ధిని వక్రీకరిస్తున్న బిఆర్ ఎస్-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల

**గోదావరిఖని , జనవరి 11(ప్రజా జ్యోతి):**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరహాలో రామగుండంను అభివృద్ధి చేస్తామని,ఆ దిశగా కార్యాచరణ రూపొందించామని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఆదివారం గోదావరిఖని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన బాబు మాట్లాడుతూ రామగుండంలో ఉన్న నిరుపేదలు,యువకులు,కార్మికులకు మంచి చేయాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు.



## సన్‌రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**కరీంనగర్ టౌన్ జనవరి 11( ప్రజా జ్యోతి):**
18 వ డివిజన్ , కోతపల్లి శివాలయం ప్రాంగణంలో ఆదివారం సన్ రైజ్ హాస్పిటల్ వారి ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఆరోగ్య శిబిరంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించడంతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సేవలకు గ్రామస్తులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ జమీల్‌ద్దీన్, రుద్ర రాజు, గున్నాల రమేష్, గండు రాంబాబు, వాడే వెంకట్రెడ్డి, సిరిపురం శ్రీనాథ్, గాజుల విద్యాధ, కోత శివరామ్ తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## సెయింట్ జార్జ్ పాఠశాల విద్యార్థుల 'వండర్ లా' పర్యటన




**కరీంనగర్ టౌన్, జనవరి 11( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ నగరంలోని సెయింట్ జార్జ్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు విహార యాత్రలో భాగంగా హైదరాబాద్‌లోని వండర్ లా వినోద కేంద్రాన్ని సందర్శించారు. నిత్యం పాఠ్యాంశాలు, పరీక్షలతో బిజీగా ఉండే విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు పాఠశాల యాజమాన్యం ఈ విహార యాత్రను ఏర్పాటు చేసింది. ఆదివారం ఉదయం పాఠశాల నుండి బయలుదేరిన విద్యార్థులు, వండర్ లాలో రోజంతా అత్యంత ఉత్సాహంగా గడిపారు. అక్కడ ఉన్న వివిధ రకాల అడ్వెంచర్ రైడ్స్, వాటర్ రైడ్స్, మ్యూజికల్ ఫౌంటైన్ వంటి వినోద కార్యక్రమాల్లో పాల్గొని కేరింతలు కొట్టారు. పరీక్షల ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు ఈ పర్యటన తమకు ఎంతో ఉపయోగపడిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు వినోదం, విహార యాత్రలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంపొందించడానికి, వారిని ఒత్తిడి నుంచి దూరం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.




## ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం ప్రమాణ స్వీకారం



**కరీంనగర్ టౌన్, జనవరి 11 (ప్రజాజ్యోతి):**
. ఐఎంఏ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా వైద్య శిబిరాలు నిర్వహించి మహిళల్లో ఎక్కువగా విస్తరిస్తున్న క్యాన్సర్ పరీక్షలు చేసి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి కిషన్ మహిళ వైద్యులకు పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ లోని ఐఎంఏ హాల్లో ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో ఈ మధ్యకాలంలో క్యాన్సరైన బ్రెస్ట్, సర్వైకల్ పరీక్షలు నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే మహిళ వైద్యులు వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షురాలు సైతం మహిళలు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి అన్నారు. ఇలాంటి పరిణామాలు జరగడం హర్షనీయమన్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి. ఎన్.రావు మాట్లాడుతూ కరీంనగర్లో రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం అభినందనీయమన్నారు. మహిళల్లో వస్తున్న వ్యాధులపై శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలకు బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో మహిళ విభాగం రాష్ట్ర చైర్పర్సన్ గా ఎంపికైన డాక్టర్ వై స్వేతిఅనుప్ , కో చైర్ పర్సన్ గా డాక్టర్ పి శోభారాణి, కన్వీనర్ గా డాక్టర్ ఝాన్సీ, అడ్వైజర్ గా డాక్టర్ పి శ్రీలత రెడ్డి, మెంబర్గా డాక్టర్ ఎన్ కీర్తన యాదవులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎడవల్లి విజయేంద్ర రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఆకుల శైలజ, నాగసముద్రం మహేష్.కోశాధికారి నీలిమ, సీనియర్ వైద్యులు, హరికిషన్, విజయ మోహన్ రెడ్డి ,ఎంఎల్ఎన్ రెడ్డి, ఆలీం, సూర్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, సాయిని నరేందర్, , ఆది శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



**కరీంనగర్ బ్యూరో, జనవరి 11( ప్రజాజ్యోతి).:**
స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఘనంగా జరిగాయి. కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటం చేశారని అన్నారు. ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచిన యోధుల్లో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. వడ్డే ఓబన్న కేవలం వడ్డెర కులానికి కాకుండా భారతదేశ ప్రజలందరి బానిస సంకెళ్ళ నుండి విముక్తి కోసం తెగించి పోరాడిన యోధుడు అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ జయంతిని అధికారికంగా నిర్వహించడం మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఎం.అనిల్ ప్రకాష్ జిల్లా వడ్డెర సంఘం ప్రతినిధులు బి. సమ్మయ్య, సిహెచ్ రాజ్ కుమార్, సిహెచ్ పద్మ, ఓ రమేష్, ఎస్. ఉప్పలయ్య పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, జనవరి 11 (ప్రజాజ్యోతి):**26 వ డివిజన్ ఆదర్శనగర్ లో 20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇరుకు రోడ్లు ఉన్న చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని దీని వల్ల రోడ్లు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని ఉందని ఒక్కొక్కటి గా అన్ని రోడ్లు డ్రైనేజీలను మెరుగు పరచుకుంటూ ముందుకు వెళ్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు అంజన్ కుమార్,మాజీ కార్పోరేటర్ ఆర్ష మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,గీసా శ్రీనివాస్,మన్నె పద్మారావు,కొందటి లక్ష్మినారాయణ, మన్నె పద్మావతి,గీసా కాంతమ్మ,దినేష్,సిగిరి రవి,కుంభం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపూర్ రామాలయంలో కూడారై ఉత్సవము పాల్గొన్న భక్తులు

**ఎల్లారెడ్డిపేట జనవరి 11(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం కూడారై (పాయసం పంచిపెట్టుట )ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు వేణుగోపాల చారి ధనుర్మాసంలో భాగంగా తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తుల భజనలతో స్వామిని కీర్తించారు భక్తులకు పాలు అందులో వేసే సామగ్రి వస్తువులను మేతె పరశురాం రెడ్డి. బొమ్మెడి స్వామి.అనరాసి నరసింహులు ,సాధు భాస్కర్ రెడ్డి లు సమకూర్చారు. వీరిని ఆలయ కమిటీ సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేతె లక్ష్మారెడ్డి. సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.



# మన్నెంపల్లి లో ఉచిత వైద్య శిబిరం

**తిమ్మాపూర్ జనవరి 11( ప్రజాజ్యోతి ):**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో ధ్రువ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సంస్థ ఎండి డాక్టర్ శ్రీకర్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో 250 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నిరు పేదలకు వైద్య శిబిరం ఓ వరం లాంటిదని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పొన్నం సునిత అనిల్ గౌడ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషన్,వార్డు సభ్యులు బుజ్జ శ్రీనివాస్, సుదగొని పర్శరాములు, దరిపల్లి రమ్యశ్రీ, దుర్గం హైమావతి, పోతుగంటి రమేష్,నాంపల్లి శంకరయ్య ,నార్ల అశోక్, గుర్రం జగదీష్,కమ్మం సుధాకర్, బౌతు గంగాధర్,సుదగోని సది,ధరిపెల్లి వేణు, బినపెల్లి సంపత్,తదితరులు ఉన్నారు.



# మున్సిపల్ పోరులో యువత హవా

## సుల్తానాబాద్ ఎన్నికల్లో పెరుగుతున్న యువ అభ్యర్థుల ఉత్సాహం

**సుల్తానాబాద్ జనవరి 11 (ప్రజా జ్యోతి):**

రాబోయే సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈసారి ఎన్నికల బరిలో యువత పాత్ర గణనీయంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అన్ని రాజకీయ పార్టీల అధిష్ఠానాలు యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. అనుభవంతో పాటు నూతన ఆలోచనల కలయికే విజయానికి మార్గమని భావిస్తున్న పార్టీలు యువ నాయకత్వాన్ని ముందుకు తెచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.ముఖ్యంగా స్థానికంగా ప్రజలతో నిత్యం మమేకమై ఉన్న యువతను అభ్యర్థులుగా నిలపాలనే దిశగా పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. కొందరు యువ నాయకులు ఇప్పటికే తమ తమ వార్డుల్లో ఇంటి ఇంటి ప్రచారం, బుజ్జగింపులు ప్రారంభించి రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. మరోవైపు సీనియర్ నాయకులతో పాటు యువత మధ్య అంతర్గత పోటీ కూడా కనిపిస్తోంది.సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో మొత్తం 15 వార్డులు ఉండగా, రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏ వార్డు ఏ వర్గానికి రిజర్వ్ అవుతుందన్న అంశంపై ఆశావహ అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఖరారైతే అభ్యర్థుల చిత్రపటం పూర్తిగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఇక మున్సిపల్ ఎన్నికలతో పాటు చైర్‌పర్సన్ పదవిపై కూడా ఉత్కంఠ నెలకొంది. చైర్‌పర్సన్ పదవి ఏ వర్గానికి కేటాయించబడుతుందన్న అంశం పార్టీల వ్యూహాలను ప్రభావితం చేయనుంది. చైర్‌పర్సన్ రిజర్వేషన్ ఆధారంగా వార్డుల అభ్యర్థుల ఎంపిక, పొత్తులు, లోపలి రాజకీయ సమీకరణలు మారే పరిస్థితి నెలకొంది.ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా యువత, మహిళలు, సామాజిక కార్యకర్తలు ఈసారి పోటీలో అదృష్టాన్ని పరీక్షించుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, పారిశుధ్యం వంటి అంశాలే ప్రధాన అజెండాగా మారనున్నాయి.మొత్తానికి, సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికలు ఈసారి యువత శక్తి, రాజకీయ వ్యూహాలు, రిజర్వేషన్ సమీకరణల మధ్య ఆసక్తికర పోరుగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




# షాహిన్ అకాడమీ ఆధ్వర్యంలో స్మార్ట్ స్కాలర్‌షిప్ టెస్ట్--2025

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి, (ప్రజా జ్యోతి), జనవరి 11:** షాహిన్ అకాడమీ కరీంనగర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం స్మార్ట్ స్కాలర్‌షిప్ టెస్ట్--2025ను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ భవన్లో నిర్వహించిన ఈ పరీక్షలో పెద్దపల్లి పట్టణంతో పాటు కమాన్‌పూర్ తదితర ప్రాంతాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ స్కాలర్‌షిప్ టెస్ట్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు షాహిన్ అకాడమీలో 100 శాతం ఉచిత విద్యను స్కాలర్‌షిప్ రూపంలో అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. దాదాపు 100 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరై ఫేజ్--2 పరీక్షల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు.ఫలితాలే అకాడమీ స్థాయికి నిదర్శనంఈ సందర్భంగా షాహిన్ అకాడమీ కరీంనగర్ పీఆర్‌వో రఫీ మాట్లాడుతూ, ఈ సంవత్సరం అకాడమీ విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించారని తెలిపారు. అంతేకాకుండా ఏడుగురు విద్యార్థులు వీడీదీూ సీట్లు సాధించడం




అకాడమీ బోధనా నాణ్యతకు నిదర్శనమన్నారు.అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఫలితాలపై దృష్టి సారించిన బోధనా విధానం, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.సహకరించిన వారికి కృతజ్ఞతలుఈ స్కాలర్‌షిప్ పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన శ్రేయోభిలాషులు, వాలంటీర్లు, స్థానిక మద్దతుదారులందరికీ షాహిన్ అకాడమీ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిందని రఫీ తెలిపారు.

# రేణికుంట సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా ఒడ్డె ఓబన్న 219 జయంతి

**తిమ్మాపూర్ జనవరి 11( ప్రజాజ్యోతి ):**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోస్వాతంత్ర సమరయోధుడు, ఒడ్డె ఓబన్న 219 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,మిఠాయి పంపిణీ చేసిన సర్పంచ్ ఎలుక అంజనేయులు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూబ్రిటీష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర సమరయోధుడు,అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన ధీశాలి శ్రీ ఒడ్డె ఓబన్న ,రాయి కొట్టే చేతులే అయిన,దేశ నిర్మాణానికి బలమైన పునాది వేసరాని, ఒడ్డె కులానికి గర్వకారణమైన మహానుభావుడు ఒడ్డె ఓబన్న జ్ఞాపకాలను స్మరించుకోని ఒడ్డె ఓబన్న ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,ఆయన చూపిన శ్రమ మార్గంలో నడవాలనికోరారు.కార్యక్రమంలోసర్పంచ్ఎలుకఅంజనేయులు,త ాజా మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులు,తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి అనిల్ ,బోయిని సంగీత సతీష్,తమ్మనవేణి స్వప్న



రాములు,గోనెలస్వప్న సది, కుంభం లక్ష్మీ అశోక్ భవాండ్ల ప్రవీణ్, బోయిని లావణ్య సతీష్, కొరి వంశీ, కనపర్తి వెంకటవ్వ చంద్రశేఖర్,బోయిని శంకరయ్య,వడ్డెర సంఘం గ్రామ అధ్యక్షులు పల్లపు ఎలయ్య, సంఘ సభ్యులు బోదాసు తిరుపతి ,ప్రవీణ్, శ్రీనివాస్, రవి,లింగయ్య,పల్లపు కొమురయ్య,కుంచం కుమార్, శివరాత్రి నర్సింగ్,రాజు,తిరుపతి ప్రశాంత్,చెందు దున్నపోతుల సమ్మయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు,క్రీడాకారులను ప్రోత్సహిస్తా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్ జనవరి 11 (ప్రజాజ్యోతి ):**

క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తారని మానకొండూర్ ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ వెల్లడించారు.బెజ్జంకి మండల కేంద్రంలో ఆదివారం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడల వల్ల దేహ దారుఢ్యంతోపాటు క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి అలబడుతుందన్నారు. ముఖ్యంగా గెలుపు కోసం వ్యూహాలను రచించడం అలవడుతుందని, ఈ అలవాటే జీవితంలో ఎదగడానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులు, యువకులు సెల్ ఫోన్లు పట్టుకొని వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లలో చాట్ చేస్తూ రోజుకు కనీసం మూడు, నాలుగు గంటల సమయాన్ని వృధా చేసుకుంటున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. చాటింగ్ ల జోలికి వెళ్లకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు క్రీడలపై మక్కువ పెంచేలా కృషి చేయాలని ఆయన కోరారు. 40 ఏళ్లుగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. క్రికెట్ లో ఇంకా మంచి తర్ఫీదు పొంది రంజి స్థాయికి ఎదగాలని, ఈ దిశగా యువకులు సాధన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డా.కవ్వంపల్లి అనురాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి , టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నూతన వార్డు మెంబర్లకు ఘన సన్మానం

**ముస్తాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల శాలివాహన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో, సంఘ అధ్యక్షులు సిలివేరి స్వామి చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా వార్డు మెంబర్లుగా గెలుపొందిన శాలివాహన వర్గానికి చెందిన సోదరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహన వర్గానికి చెందిన సోదరులు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. గెలుపొందిన వార్డు మెంబర్లు ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ, శాలివాహన సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మండల కమిటీ సభ్యులు నూతన వార్డు మెంబర్లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల శాలివాహన సంఘం మండల కమిటీ



సభ్యులు, అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన శాలివాహన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# స్వాతంత్రోద్యమంలో వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయం

**ఇల్లందకుంట లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు**




**జమ్మికుంట, జనవరి11( ప్రజాజ్యోతి ):** వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయమని వడ్డెర సంఘం హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పు దుర్గయ్య అన్నారు. ఇల్లందకుంట చౌరస్తాలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు.. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పు దుర్గయ్య మాట్లాడుతూ.... ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని 10 వేలమందితో ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన మహెూన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేఖంగా వడ్డే ఓబన్న కీలకపాత్రవహించారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పు దుర్గయ్య, మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని మల్లేష్, సభ్యులు ముద్దం కుమార్, ముద్దం అనిల్,ధారం మహేష్, పెరుమాండ్ల రాజయ్య వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట,ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**

**వేములవాడ, జనవరి, 11: ప్రజాజ్యోతి.** ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ వేములవాడఎమ్మెల్యేఆది.శ్రీనివాస్పేర్కొన్నారు.. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో వేములవాడ అర్బన్ మండలం పరిధిలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు 7లక్షల 95 వేలరూపాయలు మంజూరు చేశారు. వేములవాడ మండల పరిధిలోని 30 మంది లబ్ధిదారులకు 8 లక్షల 91 వేల విలువైన ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పంపిణీచేశారు.



# ఇల్లందకుంట లో అత్యంతవైభవంగా కూడార్తై ఉత్సవాలు



**జమ్మికుంట, జనవరి11 ( ప్రజాజ్యోతి ):** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం కూడార్తై ఉత్సవాలను అత్యంతవైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వంశీదర్ చార్యులు ప్రత్యేక పూజ అర్చనలు చేసి ఇత్తడి, వెండి గంగాళాల్లో పాయసాన్ని గోదా రంగనాథ స్వామికి నివేదించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామారావు, ధర్మకర్తలు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఉదారతను చాటుకున్న గ్రామీణ వైద్యులు**

**జమ్మికుంట,జనవరి 11 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలోని



చిన్న కోమటిపల్లి గ్రామానికి చెందిన అర్ ఎం పి వైద్యుడు తిరునగరి వేణుగోపాల్ సతీమణి వైష్ణవి ఇటివల మృతి చెందగా బాధిత కుటుంబాన్నీ జిల్లా అధికార ప్రతినిధి పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. వైష్ణవి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా భీమన్న మాట్లాడుతూ వేణుగోపాల్ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించి ఆయురారోగ్యాలు కల్పించాలని కోరారు. అనంతరం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన వైద్యులు రూ 40 వేల ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు.. ఈ కార్యక్రమములో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మండల జయమూర్తి, వేముల అశోక్, సలీం పాషా పంజాల తిరుపతి,, ధీటి భీమన్న, కొడం శంకర్,నాగేశ్వర్ రావు షిండే, ఆశ శీ రాజేందర్, హరి, శీను, చిరంజీవి, దామోదర్, తుక్కరావు పాల్గొన్నారు.

# రజక ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



**కరీంనగర్ టౌన్, జనవరి 11 (ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందినసర్పంచ్ ఉపసర్పంచ్, వార్డు మెంబర్ లకుజిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో నగరంలోని బృందావన్ గార్డెన్ లో ఆత్మీయ సన్మాన మహెూత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలో గెలుపొందిన 7 సర్పంచులు, 5 ఉపసర్పంచులు, 80 మంది వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం ముఖ్య నాయకులు మాట్లాడుతూ. రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రజక బిడ్డలు పోటీ చేసి సత్తా చాటాలని కొరారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ జిల్లా పరిషత్ సీఈవో డి శ్రీనివాస్, వుడ్ కమిషన్ మెంబర్ భారతి ఆల్ ఇండియా ధోబి సంఘం నేషనల్ కోఆర్డినేటర్ మల్లేష్ కుమార్, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజ్, తెలంగాణ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్ కుమార్ జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్ సర్పంచులు పొన్నాల సంపత్ దుబ్బాక రమేష్ రజిత రజక సంఘం రాష్ట్ర నాయకులు బసవరాజ్ శంకర్ గంగపల్లి వెంకటేశ్వర్లు,మైకల్ శ్రీనివాస్ రాచకొండ శ్రీనివాస్ రాచకొండ కొమురయ్య వనపర్తి శంకర్ కుమారస్వామి పైడిపల్లి కొమురయ్య సదానందం జుమ్మ రవి సిపిఐ నాయకురాలు లక్ష్మి రేణుక తదితరులు పాల్గొన్నారు.



# అద్భుతప్పి కాలువలో పడిన ఇసుక లారీక్షేమంగా బయటపడ్డ డ్రైవర్

## గ్రామస్థుల్లో భయాందోళన



వీణవంక, జనవరి 11, ( ప్రజాజ్యోతి ): కరీంనగర్ జిల్లా జమ్మికుంట వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ సమీపంలోని అద్బుతప్పి కాలువలో ఇసుకను తరలిస్తున్న లారీ అదుపు తప్పి పడిపోయింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ ప్రాణాపాయం నుంచి తప్పించుకుని స్వల్ప గాయాలతో బయటపడ్డాడని స్థానికులు తెలిపారు. లారీ కాలువలో పడటంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ మార్గంలో ఇసుక లారీల వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ, అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. భారీ ఇసుక లారీల రాకపోకలతో గ్రామంలో భయాందోళన నెలకొందని తెలిపారు.ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# ఇరుముడి కట్టి శబరిమల బయలు దేరిన గొల్లపల్లి అయ్యప్ప స్వాములు

## గురు స్వామి భాస్కరాచారి శ్రీనివాస్ యాదవ్ స్వామి ఆధ్వర్యంలో యాత్ర

ఎల్లారెడ్డిపేట జనవరి 11 (ప్రజా జ్యోతి):ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి పొన్నంభాల సన్నీ దానం శ్రీ రామోజీ భాస్కర్ గురు స్వామి, ఆధ్వర్యంలో విశ్వనాథం, గురు స్వామి చేతుల మీదుగా ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్ర కు ఉదయం బయలు దేరారు.భక్తులు అధిక సంఖ్య లో పాల్గని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో గొల్లపెల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, వంగల వసంత్, కొండ ఆంజనేయులు గౌడ్, మిట్టపల్లి లక్ష్మి నారాయణ, పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, గుగ్గిళ్ల చంద్ర మోహన్, పందిర్ల నారాయణ, జనగామ గణేష్, నాంపల్లి, కంభోజు సతీష్, ప్రవీణ్, దుర్గ ప్రసాద్, భాను ఉన్నారు.



# పటేల్స్ ప్రీమియర్ లీగ్, ముగింపు కార్యక్రమం

## వంగవీటి. మోహన రంగా కుమార్తె

వేములవాడజనవరి,11:ప్రజాజ్యోతి. మున్నూరుకాపుపటేల్స్ఆధ్వర్యంలో గత మూడు రోజులునుండి జరుగుచున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపుసందర్భంగా విచ్చేసిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా కుమార్తె అయిన వంగవీటి ఆశకిరణ్మయి రాష్ట్ర బీసీ సాధికారిత సంఘము రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొండా. దేవయ్య మరియు బీసీ సాధి కారిత సంఘము ఉత్తర తెలంగాణ జిల్లా ల ఇంచార్జి ఘనంగా సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల.హరిశంకర్ మున్నూరు కాపు జిల్లాఅధ్యక్షుడు బొప్ప.దేవయ్యపటేల్ , జిల్లా మున్నురుకాపు వర్కింగ్ ప్రెసిడెం ట్ కూరగాయల. కొమురయ్య ప టేల్,ప్రధానకార్యదర్శి,పొంచెట్టి.శంకర్ పటేల్,రాష్ట్రకార్యదర్శిసారాశ్రీనివాస్పటేల్,చింతల్కోటి.రామస్వామిగౌడ్, తూము.రాజుపటేల్,వేలిచాలా.మల్లేశంపటేల్,ఒద్దెరజంపయ్య,కధరోజు .ప్రభాకర్,తదితరులపాల్గొన్నారు.



# ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్కిన్ డిస్పోజల్ యంత్రం అందజేత




కరీంనగర్ టౌన్, జనవరి 11(ప్రజాజ్యోతి): మహిళల ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్కిన్ డిస్పోజల్ యంత్రాన్ని చొప్పదండి మండలం రుక్మాపూర్ మోడల్ స్కూల్, కళాశాలలో శానిటరీ నాప్కిన్ డిస్పోజల్ యంత్రాన్ని శనివారం ప్రతిమ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ బోయినపల్లి హరిని కళాశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ హరిని మాట్లాడుతూ, మహిళలు నెలసరి సమయంలో ఎదుర్కొనే పరిశుభ్రత సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ డిస్పోజల్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉపయోగించిన శానిటరీ నాప్కిన్‌లను సురక్షితంగా, పర్యావరణానికి హాని కలగకుండా నిర్వీర్యం చేయడానికి ఈ యంత్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ప్రతిమ ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి యంత్రాల ఏర్పాటు అవసరమని సూచించారు. విద్యార్థినుల తో డాక్టర్ గీతారెడ్డి ఋతుక్రమం సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్న ఉద్దేశంతో ప్రతిమ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, రుక్మాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కర్రీ ప్రేమలత శ్రీనివాస్, ఉప సర్పంచ్ పాఠశాల ఉపాధ్యాయులు, వార్డ్ మెంబర్స్ విద్యార్థినులు, తదితరులు ప్రతిమ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం- గంగాధర మండలం రంగారావుపల్లి సర్పంచ్ దాసరి శంకరయ్య ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక- గంగాధర లోని ప్రజా కార్యాలయంలో సర్పంచ్ శంకరయ్యకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సత్యం**

గంగాధర జనవరి 11:(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన సర్పంచులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం రంగారావుపల్లి సర్పంచ్ దాసరి శంకరయ్య ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగాధర లోని ప్రజా కార్యాలయంలో సర్పంచ్ శంకరయ్యకు ఎమ్మెల్యే కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.



# కొలనూర్ - రామన్నపేట కల్వర్టు పనులకు మోక్షం

**రూ. కోటి 90 లక్షలతో వంతెనల నిర్మాణం**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో నెరవేరిన దశాబ్దాల కల**



కోనరావుపేట: జనవరి.11(ప్రజా జ్యోతి): కొనరావుపేట మండలం కొలనూరు -రామన్నపేట గ్రామస్థుల ఏళ్లనాటి నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఆటంకంగా మారిన సమస్యను పరిష్కరిస్తూ, రూ. కోటి 90 లక్షల వ్యయంతో చేపట్టనున్న రెండు కల్వర్టుల నిర్మాణ పనులు ఆదివారం నాడు ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమస్యను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేరుగా శాసనసభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను ముఖ్యమంత్రికి వివరించి, ప్రత్యేక నిధులను మంజూరు చేయించడంలో ఆయన కీలక పాత్ర పోషించారనీ తీరనున్న రవాణా కష్టాలుప్రస్తుతం ప్రారంభమైన ఈ కల్వర్టు పనులు పూర్తయితే కొలనూర్, రామన్నపేట మధ్య రవాణా వ్యవస్థ మెరుగుపడటమే కాకుండా, ముఖ్యంగా వర్షాకాలంలో వాగులు ఉప్పొంగినప్పుడు ప్రజలు ఎదుర్కొనే నరకయాతన నుంచి శాశ్వత విముక్తి లభించనుందనీ తెలిపారు.తమ గోడును ఆలకించి, అసెంబ్లీ సాక్షిగా పోరాడి నిధులు సాధించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన అధ్యక్షులు మెంగని రాజు



**ముస్తాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ మండల కేంద్రంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు మెశీగని రాజు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యులగా ఎన్నుకోబడ్డ మున్నూరు కాపు సభ్యులు మొర్రాయిపల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్ , ముస్తాబాద్ వరుస సంధ్య, బండి సుమలత. పోతుగల్ ఆది శేకర్, ఆవునూరు బందేల నరసయ్య. మద్దికుంట బత్తుల దేవేందర్. చికోడు బాధ నరేష్..లను ముస్తాబాద్ పట్టణం కేంద్రంలో ఘనంగా శాలువతో సన్మానించారు,అనంతరం నేటి పత్రికరంగంలో నిజాయితీగా నిర్భయంగా వార్తలు రాస్తూ అందరితో పేరు పొందుతున్న మేకార్తి పత్రిక శ్రీనివాస్, దబ్బెడ రమేష్ (మన ప్రగతి న్యూస్) పాత్రియలను శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సభ్యులు రాజకీయ రంగంలో ఎత్తుకు ఎదగాలని అన్నారు,వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలని అన్నారు, మున్నూరు కాపులు సత్తా చాటాలని అధిక మెజార్టీతో గెలవాలని కోరారు, కుల బాంధవులు అందరూ కలిసికట్టుగా ఉమ్మడిగా ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సభ్యులు. బొప్ప నరసన్న అల్లం లక్ష్మణ్ కుక్కల దేవేందర్ శీలం స్వామి మేంగని మనోహర్ జిల్లెల్ల మల్లేశం తోట ధర్మేందర్ వరద దినేష్ లక్ష్మీనారాయణ రాజ్యం మరిపెల్లి మధు సుధాకర్ వరి లక్ష్మణ్ బాలయ్య నాగరాజు మెంగని రాజు దేవేందర్ అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..



# ఇరుముడి కట్టి శబరిమల జ్యోతి దర్శనానికి బయలు దేరిన అయ్యప్ప స్వాములు

## గురు స్వామి అద్దంకి సారంగపాణి చేతుల మీదుగా ఇరుముడి

**ముత్తారం జనవరి 11 (ప్రజాజ్యోతి):**
మండలంలోని అయ్యప్ప స్వాములు ఓడేడు మాజీ సర్పంచ్ ఇల్లందులో అశోక్ గౌడ్ గురు స్వామి అయ్యప్ప మాల 18 సార్లు ధరించి ఘనవిజయంగా మకర సంక్రాంతి రోజున జ్యోతి దర్శనానికి బయలుదేరుతున్నట్లు వారు తెలిపారు. మరియు కేసనపల్లి గ్రామానికి చెందిన ఎన్ రెడ్డి సత్యనారాయణ గురు స్వాముల ఆధ్వర్యంలో 8. ఇంక్లైన్ కాలనీ అయ్యప్ప దేవాలయంలో పూజలు నిర్వహించుకొని గురు స్వామి అద్దంకి సారంగపాణి కర చరణాలతో ఆదివారం రోజు ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు ఉదయం బయలుదేరారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ 41వ. రోజులు అయ్యప్ప మాల ధరించి ఎంత కఠినమైన చలినైనా ఓర్చుకొని స్వామి దయవల్ల మాల ధారణ ధరించిన నుండి ఎన్ని ఆయప్రయసలను ఓర్చుకోనైనా దీక్షను ఘనవిజయంగా ముగించుకున్నామనీ అది అయ్యప్ప స్వామి దయ ఉంటేనే జరుగుతుందని, “”స్వామి శరణం అయ్యప్ప,” శరణం శరణం అయ్యప్ప,, అంటే కష్టాలు తొలగుతయి అన్నారు. అయ్యప్పస్వామి దయవల్ల మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు



తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు భక్తులు అధిక సంఖ్య లో పాల్గని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఇరుముడి కట్టుకున్న కార్యక్రమం లో ఇల్లందుల తిరుపతి గౌడ్, బసువోజు శ్రీనివాస్, శశిధర్ గౌడ్, రాజేందర్ స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలై కి బయలుదేరారు. ఈ స్వాములు జ్యోతి దర్శనం అయినా తరువాత సొంత గ్రామాలకు తిరుగు ప్రయాణం అయితారని వారు తెలిపారు.

# ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధుల మంజూరుకి ఆదేశాలు

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపిన మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు



**.ముత్తారం జనవరి,11 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని ఆర్యవైశ్యుల చిరకాల కోరికైన వాసవి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. శనివారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని మండల వాసవి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు. సంఘం విన్నపంపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు,వెంటనే నిధుల మంజూరు ప్రక్రియను చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ (సిఫార్సు) చేశారు.?ఈ సందర్భంగా ముత్తారం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల విన్నపాన్ని మన్నించి తక్షణమే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు కి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.?ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గౌరిశెట్టి సత్యనారాయణ,కోటగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా నగర్ లో ముగ్గుల పోటీలు



**తిమ్మాపూర్ జనవరి 11( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామం లో ఆదివారం పారమిత స్కూలు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన మొదటి ఐదుగురి కి వారు బహుమతులు ఇవ్వగాఇట్టి పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు ప్రోత్సాహక బహుమతులును మహాత్మనగర్ సర్పంచ్ పొన్నాల సంపత్ అలాగే ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి వార్డు సభ్యులు రాచపల్లి సరిత ప్రసాద్, పొన్నాల లాస్య తిరుపతి,స్పందన రాజేందర్,కన్నం రజిత అనిల్ ఇవ్వడం జరిగింది. అలాగే ముదిరాజ్ సంఘం పెన్నులు అలాగే ఒమోజయ భక్త బృందం వస్తైన్స్ బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిపి కుంట రాజేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం సభ్యులు జంగపల్లి నర్సయ్య,గట్టు బాబు,జక్కుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# మనకొండూరు ఎమ్మెల్యేను కలిసినా కాంగ్రెస్ నేతలు

**తంగళ్ళపల్లి జనవరి 11(ప్రజా జ్యోతి) :**



టీపీసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడీగా నియామకమైన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కవ్వంపల్లి సత్యనారాయణను కలిసిన వారిలో మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి,సిరిసిల్ల ఏఎంసీ డైరెక్టర్ ఆరేపల్లి బాలు, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా వడ్డె ఒబన్న జయంతి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి 11:**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ భవన్ సమావేశ మందిరంలో ఆదివారం వడ్డె ఒబన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వడ్డె ఒబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వడ్డె ఒబన్న సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీసీడీఓ, హెచ్‌డబ్ల్యూఓలు, కార్యాలయ సిబ్బంది, వివిధ వర్గాల సమాజ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా, సార్థకంగా ముగిసింది.



# ప్రజల జీవన ప్రమాణాల పెంపుకే ప్రజా ప్రభుత్వం

**రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు**

**రామగుండంలో రూ. 600 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం**

**లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పట్టాల పంపిణీ చేసిన**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 11 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ఆయన మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మరియు స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి రామగుండంలో పర్యటించారు. ఈ సందర్భంగా సుమారు రూ. 600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, 494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వం ?రామగుండం జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, గత పాలకులు పేదలను విస్మరించారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. ప్రతి సోమవారం ఈ ఇండ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేస్తున్నామన్నారు. 96 లక్షల కుటుంబాలకు ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామని, 52 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. రామగుండం అభివృద్ధికి పెద్దపీటస్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విన్నపం మేరకు రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని భట్టి విక్రమార్క ప్రకటించారు. సింగరేణి సంస్థను కాపాడుకుంటామని, కార్మికులకు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు రూ. కోటి ప్రమాద బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ న్యాయం: మంత్రుల హామీమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రాజకీయాలకు తావులేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, రాబోయే మూడేళ్లలో మరిన్ని విడతలుగా ఇండ్లు ఇస్తామని చెప్పారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రామగుండం పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా వృద్ధి చెందాలని, నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, జర్నలిస్టులకు సొంత ఇళ్లు మంజూరు చేస్తామని, ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి రూ. 3 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి, విద్యా సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 1700 కుటుంబాలకు లబ్ధి: కలెక్టర్ ?జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు 1700 మందికి పైగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. రామగుండం అభివృద్ధికి గత రెండేళ్లలో రూ. 562 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గత పదేళ్ల నిర్లక్ష్యాన్ని వీడి రామగుండం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, నిరుపేదలందరికీ పట్టాలు ఇప్పించే వరకు కృషి చేస్తానని అన్నారు.

?ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణు, అరుణశ్రీ, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# టీపిటీఎల్ఏ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ముఖ్యఅతిథిగా ట్రస్మ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు**

**కార్యక్రమంలో పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ లు యాజమాన్యాలను సన్మానించిన టీపిటీఎల్ఏ అధ్యక్షుడు రహమాన్**



**జమ్మికుంట,జనవరి11( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు రహమాన్ ఖాన్ ఆధ్వర్యంలో జమ్మికుంట లోని ఆదిత్య వెంచర్ లో ప్రైవేటు స్కూల్ టీచర్లకు ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జమ్మికుంట లోని అన్ని విద్యాసంస్థల నుండి మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం 30 టీములు పాల్గొని సంక్రాంతి పండుగ విశిష్టత, మహిళల విలువ, భ్రూణహత్యల నివారణ, రైతుల కష్టాలు, సరిహద్దుల్లో సైనికుల త్యాగాలు, భారతీయ సంస్కృతి--సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆకట్టుకునే ముగ్గులు వేశారు. రంగురంగుల ముగ్గులతో ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. తీర్పు అనంతరం విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల టీం రూ. 5,000,ద్వితీయ బహుమతి విద్యోదయ పాఠశాల టీం రూ. 3,000,తృతీయ బహుమతి -- ఎస్వీ స్కూల్ టీం రూ. 2,000, ప్రోత్సాహక బహుమతులు విద్యోదయ స్కూల్ టీం కి రూ. 1000, సెయింట్ థమస్ స్కూల్ టీంకు రూ. 1,000 నగదు బహుమతులను ట్రస్మా అధ్యక్షుడు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, విద్యోదయ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఏబూసి కౌశిక్, కాకతీయ స్కూల్స్ ప్రిన్సిపాల్ వరాల శ్రీనివాస్, కార్తికేయ ఐటీఐ కరస్పాండెంట్ శరత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో తొలిసారిగా ప్రైవేట్ టీచర్లకు ముగ్గుల పోటీలు నిర్వహించిన టీపిటీఎల్ఏ నాయకత్వాన్ని అభినందించారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సమాజానికి మంచి సందేశం అందించే విధంగా ముగ్గులు వేయడం అభినందనీయమన్నారు. గెలుపోటములు సహజమని, పాల్గొనడమే గొప్ప విజయమని తెలిపారు. విద్యోదయ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఏ.బూసి కౌశిక్ మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్ల సంక్షేమానికి టీపిటీఎల్ఏ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం టీపిటీఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్ మాట్లాడుతూ మొదటిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహకరించిన అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు తమ విలువైన సమయాన్ని కేటాయించి అద్భుతమైన ముగ్గులు వేసినందుకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రతి ప్రైవేట్ టీచర్ సమస్యపై టీపిటీఎల్ఏ అండగా నిలబడి న్యాయం జరిగేలా పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ఆర్థిక సహకారం అందించిన కాకతీయ విద్యాసంస్థలు, విద్యోదయ విద్యాసంస్థలు, లోటస్ పాండ్ స్కూల్ యాజమాన్యాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా పుల్లూరి రాజ్యలక్ష్మి, మంజుల, రమాదేవి పాల్గొనగా, టీపిటీఎల్ఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రథమ బహుమతి 5000 నగదు, ద్వితీయ బహుమతి 3000 నగదు, తృతీయ బహుమతి 2000 నగదు విజేతలకు అందజేశారు. వీటితోపాటు ప్రోత్సాహక బహుమతులు విద్యోదయ స్కూల్ టీం కి వెయ్యి రూపాయల నగదు సెయింట్ థమస్ స్కూల్ టీం కి వెయ్యి రూపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మ అధ్యక్షుడు డాక్టర్ పుల్లూరు సంపత్ రావు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో మొదటిసారిగా టీచర్లకు ముగ్గుల పోటీ నిర్వహించిన టిపిటిఎల్ఏ యూనియన్ సభ్యులను అభినందించారు ప్రతి టీచర్ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి సమాజానికి మెసేజ్ అందించే మంచి ముగ్గులు వేశారని పోటీలో గెలుపోటేములు సహజమని ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడమే గొప్ప విషయమని ఎవరు విన్నర్ కాలేదని బాధపడవలసిన పనిలేదని తెలిపారు. విద్యోదయ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఏ బూసి కౌశిక్ మాట్లాడుతూ టీపీటీఎల్ఏ కి ప్రవేట్ టీచర్స్ కి విద్యోదయ విద్యాసంస్థలు ఎప్పుడు అండగా ఉంటాయని భవిష్యత్తులో ఏ కార్యక్రమం చేపట్టిన తమకు చేదోడువాదోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. రంగోలి కార్యక్రమంలో పాల్గొన్న టీచర్లని అభినందించారు. అనంతరం టిపిటిఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్ మాట్లాడుతూ మొదటిసారి ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీకి అడగగానే ప్రతి పాఠశాల నుండి టీచర్లను పంపించిన యాజమాన్యాలకి కృతజ్ఞతలు తెలిపారు ముగ్గుల పోటీలో పాల్గొన్న టీచర్లు తమ విలువైన సమయాన్ని కేటాయించి అద్భుతమైన రంగులతో ముగ్గులు వేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో టీపీటీఎల్ఏ ప్రతి ప్రైవేట్ టీచర్ కి అండగా నిలుస్తుందని ప్రతి సమస్యపై పోరాటం చేస్తూ ప్రతి సభ్యునికి న్యాయం జరిగే విధంగా తూర్పాటిని ఇస్తుందని హామీ ఇచ్చారు.. కార్యక్రమ నిర్వహణకు ఆర్థికంగా సహాయ అందించిన కాకతీయ విద్యాసంస్థల,విద్యోదయ విద్యాసంస్థల యాజమాన్యానికి, లోటస్ పాండ్ స్కూల్ యాజమాన్యం కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసంస్థల యజమానులకు టిపిటిఎల్ఏ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణయితలుగా పుల్లూరి రాజ్యలక్ష్మి, మంజుల, రమాదేవి, టిపిటిఎల్ఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, టీచర్స్,పాల్గొన్నారు.




# అపర భద్రాద్రిలో నినాదం సిఇఓ ప్రత్యేక పూజలు



**జమ్మికుంట,జనవరి11( ప్రజాజ్యోతి) :** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామిని ఆదివారం నినాదం దినపత్రిక సీఇవో మోహన్ పూసాల కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కరీంనగర్ జిల్లాకు తల మానికంగా ఉన్న సదరు దైవక్షేత్రానికి మొదటిసారిగా విచ్చేసిన మోహన్ పూసాలకు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు ఘన స్వాగతం పలికారు. అనంతరం మోహన్ గర్భగుడిలోని సీతారామచంద్ర స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు ఆయనకు ఆశీర్వచనం చేసి ఇల్లందకుంట సీతారామచంద్రుని ఇతివృత్తాంతాన్ని వివరించారు. ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు ఆయన్ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఈవో మోహన్ మాట్లాడుతూ ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఇక్కడి వాతావరణం ఆధ్యాత్మికతతోపాటు ఆహ్లాదకరంగా ఉందన్నారు. భద్రాచలం ఆలయం తర్వాత అంతే ప్రసిద్ధిగాంచిన ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించటం ప్రత్యేక దైవానుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ

# అడుక్కుంటే హక్కులు రావు పోరాటాలు చేస్తే వస్తాయి

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి

**ముస్తాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలంలో సిపిఐ శత జయంతి ఉత్సవాలు సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు ఆధ్వర్యంలో సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టి ఉత్సవాలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి పాల్గొని సిపిఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోతుగల్ లో కామ్రేడ్ తన్నీరు గోపాల్ రావు స్మారకర్థం హమాలి సంఘ భవనానికి భూమి పూజ కార్యక్రమం కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి చేతుల మీదుగా ప్రజా ప్రతినిధులు సిపిఐ నాయకులు కలిసి భూమి పూజ చేశారు అనంతరం సిపిఐ 100 సంవత్సరాలు సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసి. తన్నీరు గోపాల్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తన్నీరు గోపాలరావు కుమారుడు శ్రీ రంగారావు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఈ సందర్భంగా సిపిఐ జిల్లా మాట్లాడుతూ 100 సంవత్సరాల సుదీర్ఘ కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో అనేక ఉద్యమాలను నిర్మాణం చేసింది అనేక త్యాగాలు చేసింది. కమ్యూనిస్టు పార్టీ నిలిచింది దున్నేవానికి భూమి కావాలని కొట్లాడి లక్షలాది ఎకరాలు భూములు ప్రజలకు వచ్చింది తెలంగాణలో నైజాం సర్కార్కు వ్యతిరేకంగా నిలబడి కొట్లాడి జమీందారులు దేశకులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దొరల గడియలను లక్షలాది ఎకరాల భూములను ప్రజల పరం చేసింది 3000 గ్రామాలు విముక్తి చేయబడ్డాయి ఇలాంటి అనేక పోరాటాలలో పోతుగల్ గ్రామానికి చెందిన తన్నీరు గోపాల్ రావు పోరాటాల చరిత్రను ప్రజలు మననం చేసుకునే విధంగా వారి త్యాగాలు శిరస్మరణీయం అన్నారు.



ఈనెల 19న ఖమ్మంలో జరగబోయే సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా జాతీయస్థాయి బహిరంగ సభకు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీఎమ్మెల్యే శంకర్ సిపిఐ నాయకులు మంద సుదర్శన్. పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి. ఏళ్ల బాల్రెడ్డి గ్రామ సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్. ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు. మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు. ప్రభాకర్ రావు. సుధాకర్ రావు. సిపిఐ నాయకులు మీసం లక్ష్మణ్. మండల ప్రజా ప్రతినిధులు. నాయకులు మండల సిపిఐ నాయకులు అనవేని భూదన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ప్రణయ్ సిపిఐ జిల్లా నాయకులు ఎలగందుల నరేందర్ రాయమ్ వెంకటేష్ గుణవేణి కనకయ్య గౌడుగు భద్రయ్య షేర్ల ప్రశాంత్ జియాంగిటి కిషన్ సెల్కమ్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# మక్కన్ సింగ్ రాజు ఠాగూర్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠా గూర్ జన్మదిన వేడుకలు

## నిర్వహించిన -గ్రామ సర్పంచులు

**ప్రజాజ్యోతి రామగుండం జనవరి 11:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలో సర్పంచ్ అంగోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో మక్కన్ సింగ్ సేవాసమితి చైర్మన్ మనాలి ఠా గూర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్, శాసనసభ్యులు సతీమణి మనాలి ఠాగూర్ పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించుకొని మా గ్రామల లోని ప్రజల పై ఉన్నటువంటి ప్రేమ అభిమానాలను దృష్టిలో ఉంచుకొని మా గ్రామానికి మా మండలానికి ఎన్నో సేవలు చేస్తున్న మక్కాన్సింగ్ రాజు ఠాగూర్, సతీమణి మనాలి ఠాగూర్ కుటుంబ సభ్యులు అందరూ కూడా చల్లగా ఉండాలని రాబోయే కాలంలో మా మండలాన్ని మా గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో తప్పకుండా మా ముఖం రాజు ఠాగూర్ ను గెలిపించుకోవడమే ధ్యేయంగా మేమందరం పనిచేస్తామని, మీకు ఇచ్చేటువంటి పుట్టినరోజు కానుక రాబోయే కాలంలో మా అన్నను మక్కన్ సింగ్ రాజు ఠాగూర్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామం నుండి ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలను గెలిపించుకొని మీకు బర్త్



డే గిఫ్ట్ గా ఇస్తామని వారు తెలపడం జరిగింది. మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠా గూర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు రవి నాయక్, చంద్రారెడ్డి, దార వేణి సాయికుమార్, గద్దల ప్రమీల-రాజయ్య, ఆరు ముళ్ళ మాధవి- మల్లేష్, ముక్కెర మొగిలి, జాడి లోకేష్, దార వేణి జ్యోతి -పరమేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శ.మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. పందిళ్ళ గ్రామానికి చెందిన. తాండ్ర అంకుశమ్మ. ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. ఆదివారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వెలబుచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అతికం శంకరయ్య గౌడ్. ఉప సర్పంచ్ దర్మల రవి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల ఉదయ్ కుమార్. తిరుమల స్వరూప సందీప్ తాండ్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బంగారు రమేష్ కు. ఘన సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బంగారు రమేష్ సర్పంచ్ కి ఆదివారం రోజున శాల్వలతోఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య. మాస్ట సంఘం జిల్లా అధ్యక్షుడు దంతనపల్లి ధర్మయ్య. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్. పాల శంకర్ బర్లతిరుపతి ఎండి రజాక్. తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత సైన్స్ ప్రదర్శనకు బొప్పాపూర్ విద్యార్థి ప్రాజెక్టు ఎంపిక

## జాతీయస్థాయిలో రెండవ స్థానం ఎంపికైన "ప్యాడ్ సీడ్



**లింక్ సపరేట్ మిషన్ ప్రాజెక్టు "సంచలనం.....**

**ఎల్లారెడ్డిపేట జనవరి 11 (ప్రజా జ్యోతి )** సంగారెడ్డి జిల్లాలోని గార్డియన్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించనున్న దక్షిణ భారత సైన్స్ ప్రదర్శనకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ పిఎంసి పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఈ ప్రదర్శనలో తమిళనాడు, మహారాష్ట్ర ,చత్తీస్గడ్ ,కేరళ , కర్ణాటక ,గోవా, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ తో సహా దక్షిణ భారతదేశానికి చెందిన దాదాపు 10 రాష్ట్రాల నుంచి 235 సైన్సు ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు. బొప్పాపూర్ ప్రభుత్వ పియంసి పాఠశాల కు చెందిన ఈ స్రవంతేజ పదో తరగతి విద్యార్థి ఈ ప్రదర్శనలో తన ప్రాజెక్టును ప్రదర్శించనున్నాడు . సైన్స్ ఉపాధ్యాయుడు నాయిని భాస్కర్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు గైడ్గా వ్యవహరించనున్నాడు . స్రవం తేజ ప్రదర్శించే"ప్యాడి సీడ్ లింకు సపరేట్ మిషన్ "ప్రాజెక్టు వ్యవసాయ రంగానికి ఎంతగానో ఉపయోగంగా ఉండడంతో న్యాయ నిర్ణేతల దృష్టిని ఆకర్షించింది. కామారెడ్డి రాష్ట్రస్థాయి ప్రదర్శనలో లో నిర్వహించిన ఈ ప్రాజెక్టును జాతీయస్థాయిలోనూ కూడా రెండో స్థానానికి ఎంపికై విద్యార్థికి విశేష గుర్తింపును తీసుకొచ్చింది అక్కడికి వచ్చిన ప్రొఫెసర్లు కూడా ఈ ప్రాజెక్టు ప్రశంసిస్తూ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతి ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి .సదానందం,శ్రీనివాస్ శర్మ ,మనోహర్ రావు ,బాలయ్య ,రమేష్ నాయక్ ,భారత్ కుమార్ ,భాస్కర్ ,రవీందర్ ,ఉమామహేశ్వర, సిఆర్పిలు చంద్రయ్య ,ఉపేందర్ విద్యార్థి ఈ స్రవం తేజ ను గైడు ఉపాధ్యాయుడు నాయిని భాస్కర్ రెడ్డిని ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాల సాధించాలని ఆకాంక్షించారు.

# హైదరాబాద్ లా రామగుండంను తీర్చిదిద్దుతాం

## అభివృద్ధిని వక్రీకరిస్తున్న బిఆర్ ఎస్-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల



**గోదావరిఖని , జనవరి 11(ప్రజా జ్యోతి):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరహాలో రామగుండంను అభివృద్ధి చేస్తామని,ఆ దిశగా కార్యాచరణ రూపొందించామని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఆదివారం గోదావరిఖని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన బాబు మాట్లాడుతూ రామగుండంలో ఉన్న నిరుపేదలు,యువకులు,కార్మికులకు మంచి చేయాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు.చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని చెప్పారు.నగరంలో రోడ్డు వెడల్పు పనుల వల్ల నష్టపోయే నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాణిజ్య,వ్యాపార సంస్థలు నగరంలో వృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు.రూ.600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నాంధి పలికామన్నారు.ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి 479 మంది అర్హులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేస్తున్నామన్నారు.అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని,రానున్న దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయన్నారు.మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ.500 రూపాయల గ్యాస్ సిలిండర్,నూతన రేషన్ కార్డుల జారీ,రేషన్ ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం జన్ కో ద్వారా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.దివంగత నేత వైఎస్ ఆర్ హయంలో 18 వేల ఇండ్లకు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేశామని,పెండింగ్ దరఖాస్తులను త్వరలోనే పరిశీలించి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా వక్రీకరిస్తూ అబద్ధపు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.నగరంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వెనుకబడిన రామగుండం ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.వైఎస్ ఎస్ ఆర్ హయాం నుంచి సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి ప్రారంభమైందన్నారు.సింగరేణి కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రికి మంత్రి విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులకు సొంతిల్లు నిర్మిస్తామని మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ మోసం చేశారని ఆక్షేపించారు.అర్హులైన జర్నలిస్టులకు సొంత ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.సమాజంలో చిన్న చూపు ఉన్న ట్రాన్స్ జెండర్లకు పెన్షన్ మంజూరు చేయాలని గతంలో తాను అసెంబ్లీలోప్రశ్నించినప్పటికీఅప్పటిప్రభుత్వంపట్టించుకోలేదని,ప్రజాప్రభుత్వంచర్యలుతీసుకుంటుందన్నారరామగుండంలో ఆలయాల అభివృద్ధి కోసం సుమారు రూ.3కోట్లు దేవాదాయ శాఖ తరపున మంజూరు చేస్తామన్నారు.రాష్ట్ర ఎస్ సి,ఎస్ టి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూనే ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించిందన్నారు.రామగుండం సర్వతో ముఖాభివృద్ధికి ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు.సింగరేణి మెడికల్ బోర్డు నుంచి కార్మికులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.తాము చదువుకున్న పాఠశాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యేకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల పాటు రామగుండం నిర్లక్ష్యానికి అయిందన్నారు.800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం గుర్తించి సంస్థ లాభాల్లో వాటా కింద బోనస్ అందించిందన్నారు.మేడిపల్లి లో పీపీఏ పద్ధతులో విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు.వైఎస్ఆర్ 18 వేల నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేశారని,మరో 7 వేల పేదలకు పట్టాల పంపిణీ చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.రామగుండంలో మరో తహసిల్దార్ కార్యాలయం,జూనియర్ కళాశాల భవనం అవసరం ఉందని,వెంటనే మంజూరు చేయాలని కోరారు.ట్రాన్స్ జెండర్ సంక్షేమం కోసం ప్రభుత్వం మొదటి సారి హైదరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్ ఉద్యోగం అందించారని,ఇపుడు రామగుండంలో మరో 50 మంది ట్రాన్స్ జెండర్ లకు ఇండ్ల పట్టాలు,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు.రామగుండం జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి మరో రూ.50 కోట్ల మంజూరు చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.విద్య,వ్యాపార,వైద్య,పర్యాటక కేంద్రంగా రామగుండం అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.రామగుండంలో దేవాలయాలను పురావస్తు శాఖ ద్వారా రూ.12 కోట్ల అభివృద్ధి చేయాలని కోరారు.నగరంలో నిర్మించిన 700 ఇండ్లకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, పెండింగ్ లో ఉన్న మరో 150 ఇండ్లకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అంతర్గాం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేశామని,ప్రభుత్వం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రూ.450 కోట్ల నిధులు మంజూరు చేసిందని,డిపిఆర్ తయారీ పనులు వేగవంతం చేయించాలని రాజ్ ఠాకూర్ కోరారు.ఈ సభలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్లు డి.వేణు,జే.అరుణశ్రీ,డిసిపి రాంరెడ్డి,రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,పిడి హౌసింగ్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ



**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), జనవరి 11:** ఇంద్రమ్మ గృహ పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాన్ని 33వ డివిజన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ 33వ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరు మల్లేష్ గ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు గృహ సంబంధిత ప్రొసీడింగ్స్‌ను రామగుండం ఎమ్మార్వో అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల వరకు చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాసా సునీత,కరీమున్నీసా (ఎం.డి), కంపెల్లి దెప్ప, సదుల అన్జలిబుడిదా స్వప్న, గౌడుగు శకుంతల, కు సంబంధించిన ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు గృహ భద్రత కల్పించే దిశగా ఇంద్రమ్మ పథకం కీలకంగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు.

# ఒడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, జనవరి11, (ప్రజా జ్యోతి):**



దేశ ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగలించిన స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ అన్నారు. ఒడ్డె ఓబన్న 219 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న చేసిన పోరాటం భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో మరువలేనిదని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, త్యాగాలు నేటి యువతకు ఆదర్శం గా నిలుస్తాయని అన్నారు. ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించిన మహనీయుడిగా వడ్డే ఓబన్నను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ నేత, అధికార ప్రతినిధి డాక్టర్ కంకటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఆలయాల్లో ప్రత్యేక పూజలు





**మంథని, జనవరి 11 (ప్రజాజ్యోతి):** మంథని పట్టణంలోని హనుమాన్, మహా గణపతి, శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయాల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ మంథని నియోజకవర్గ ప్రాంత వాసులు అందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు బాబు చేశారు. అంతకుముందు పట్టణంలోని పలు వీధిలో కాలినడకన పర్యటించి ప్రజలను పలకరించారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ 37వ వర్ధంతి వేడుకలు

## ప్రభాకర్ రెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొని పూల మాలలు వేసి నివాళులర్పించిన గ్రామ ప్రజలు



**ముత్తారం జనవరి,11 (ప్రజా జ్యోతి):** మండలంలోని ఓడేడు గ్రామంలో మాజీ సర్పంచి పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి 37వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజు కుటుంబ సభ్యులు ప్రజలు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని బస్టాండ్ లోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి మాట్లాడారు. ఓడేడు గ్రామ సర్పంచిగా, ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు, పట్టుదలతో ఏ పనైనా సాధించి ప్రజలకు అన్ని విధాలుగా ముందుండి గ్రామ ప్రజలకు సేవలు చేశారని ఆనాటి నుండి ఈనాటి వరకు గ్రామ ప్రజలు మాపై ఉంచుతున్నా నమ్మకాన్ని మా అన్న ప్రభాకర్ రెడ్డి చూపుతున్న బాటలోనే నడుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, షేర్ స్వామి ఎర్రబెల్లి పాపారావు, వార్డ్ సభ్యులు పూదరి మహేందర్, నరేడ్ల రమేష్, దాసరి దామోదర్, మహమ్మద్ కాజా రత్న రాజేశ్వరి ఎల్లయ్య, అనంతుల రవీందర్, పోలుసాని గంగాధర్ రావు, దాసరి రవీందర్. నరెడ్ల సంపతి, కట్ల వీరాచారి, దాసరి సమ్మయ్య, రొడ్డ స్వామి, రత్న కొమరయ్య, శ్రీపతి జగన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొగల్ నిరంకుశత్వంపై పోరాడిన ధర్మ రక్షకుడు గురు తేగ్ బహదూర్

## కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 11( ప్రజాజ్యోతి):** భారతదేశ ధర్మ రక్షణ కోసం, ఇతరుల మత స్వేచ్ఛ కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు గురు తేగ్ బహదూర్ జీ అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. కరీంనగర్‌లో నిర్వహించిన '350వ షాహిద్ దివాస్ – శ్రీ గురు తేగ్ బహదూర్ మహారాజ్ విశాల్ కీర్తన దివాస్ల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. తల ఇచ్చిన సరే.. ధర్మం వీడని వీరుడుగురు తేగ్ బహదూర్ అసలు పేరు త్యాగమల్ అని, మొగల్స్‌పై ఆయన చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు గుర్తింపుగా ప్రజలు ఆయనను 'తేగ్ బహదూర్ణ (ఖడ్గ వీరుడు) అని పిలుచుకున్నారని బండి సంజయ్ గుర్తుచేశారు. "సొంత మతం కోసం కాకుండా, పక్కవారి మత స్వేచ్ఛ కోసం తల నరుక్కున్న ఏకైక త్యాగమూర్తి ఆయన" అని శ్లాఘించారు.హింద్ కీ చాదర్ (భారత రక్షాకవచం)1660వ దశకంలో ఔరంగజేబు సాగించిన బలవంతపు మత మార్పిడుల నుండి కాపాడాలని కశ్మీరీ పండితులు వేడుకోగా, గురు తేగ్ బహదూర్ ధైర్యంగా నిలబడ్డారని మంత్రి వివరించారు.?"నేను ఇస్లాం స్వీకరిస్తేనే మా వారంతా మారుతారు" అని ఔరంగజేబుకు సవాల్ విసిరి, ఢిల్లీలో ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు తప్ప ధర్మాన్ని వదలలేదని పేర్కొన్నారు.ఆయన త్యాగం వల్లనే దేశం నిలబడిందని, అందుకే ఆయనను 'హింద్ కీ చాదర్ణ అని పిలుచుకుంటామని అన్నారు.త్యాగమే ఖాల్సా పంత్‌కు పునాదిగురు తేగ్ బహదూర్ జీ బలిదానమే తర్వాతి కాలంలో గురు గోబింద్ సింగ్ చేతుల్లో ఖడ్గమైందని, అదే ఖాల్సా పంత్‌కు పునాది వేసి భారతదేశానికి ధర్మ స్వేచ్ఛను ప్రసాదించిందని బండి సంజయ్ తెలిపారు.భయం ముందు లొంగవద్దు, అన్యాయం ముందు మౌనంగా ఉండవద్దు, ధర్మం కోసం ఒంటరిగానైనా పోరాడు" అనేదే ఆయన మనకిచ్చిన సందేశమని బండి సంజయ్ పేర్కొన్నారు.భారతీయతను, న్యాయాన్ని కాపాడటమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు.

# రచ్చకెక్కిన హస్తం పార్టీ విభేదాలు

## సభ సాక్షిగా ఇద్దరు అధికార పార్టీ నేతల వాగ్వాదం- ఒక నాయకుడి పై చేయి చేసుకున్న మరో నాయకుడు

### పార్టీ ప్రతిష్ట భంగం కలిగించేలా ఇద్దరు నాయకుల ప్రవర్తన



**గోదావరిఖని , జనవరి 11(ప్రజా జ్యోతి):** గోదావరిఖనిలో ఆదివారం జరిగిన బహిరంగ సభ అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.మంత్రుల ప్రసంగాలు ముగిసిన వెంటనే స్టేజీపై ఉన్న ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.చివరకు ఘర్షణకు దారితీసింది.ఒక నాయకుడిపై మరో నాయకుడు చేయి కూడ చేసుకున్నాడు.ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ విషయంలో ఇద్దరు నేతల మధ్య విభేదాలు తలెత్తాయి.సభా వేదికపైనే ఈ స్థాయిలో ఉద్రిక్తతలు నెలకొనడం పార్టీ శ్రేణులను,ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది.ఒకే డివిజన్‌కు చెందిన ఇద్దరు నాయకుల మధ్య గత కొంతకాలంగా కొనసాగుతున్న విభేదాలు ఈ సమావేశంలో బహిర్గతమయ్యాయి.మంత్రులు,ప్రజాప్రతినిధులు హాజరైన వేదిక సాక్షిగా ఇద్దరు నాయకులు ప్రవర్తించడం చర్చనీయాంశంగా మారింది.మంత్రులు పాల్గొన్న సమావేశాల్లో నాయకులు క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.స్టేజీపై ఘర్షణకు దిగడం పార్టీకి నష్టం చేస్తుందన్న అంశంపై కూడా చర్చ సాగుతోంది.**విజయ్ కు షోకాజ్ నోటీస్:**గోదావరిఖని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభ అనంతరం జరిగిన ఎన్.ఎస్.యు.ఐ నాయకుడు దాసరి విజయ్ వ్యవహరించిన తీరుపై షోకాజ్ నోటీస్ ఇచ్చినట్లు ఆపార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.రెండు రోజుల్లో తగిన సంజాయిషీ ఇవ్వాలని గడువు విధించామని,సంజాయిషీ ఇవ్వని పక్షంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.

# ఐఎంఏ'ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**కరీంనగర్ టౌన్,జనవరి 11 (ప్రజాజ్యోతి):** తెలంగాణ పల్లె సంస్కృతి, ఆచార వ్యవహారాలకు ప్రతిబింబంగా కరీంనగర్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. నగరంలోని వైద్యులు తమ వృత్తిపరమైన ఒత్తిడిని పక్కనపెట్టి, కుటుంబ సభ్యులతో కలిసి గ్రామీణ వాతావరణంలో ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు.?ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు నగరంలో పల్లె వాతావరణాన్ని తలపించాయి. చిన్న పిల్లలకు ఆశీర్వచనంగా భోగిపండ్ల మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అందరికీ సంప్రదాయ వంటకాలతో కూడిన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.సంస్కృతిని కాపాడుకోవాలి: ఐఎంఏ ప్రతినిధులుఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ మాట్లాడుతూ, ఈ వేడుకలు కేవలం వినోదం కోసమే కాకుండా, మన సంస్కృతిని మరియు విలువలను భావితరాలకు అందించడానికి ఒక వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. బిజీ జీవితంలో ఇలాంటి కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను, సామాజిక అనుబంధాన్ని పెంచుతాయని ఆమె తెలిపారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. కిషన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని కాపాడటంలో ఐఎంఏ వంటి సంఘాలు చొరవ చూపడం అభినందనీయమని కొనియాడారు.ఈకార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పలు పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి:మహిళా వైద్యులు, వారి కుటుంబ సభ్యులు రంగురంగుల ముగ్గులతో ప్రాంగణాన్ని అలంకరించారు. ఆకాశంలో రంగురంగుల పతంగులు ఎగురవేస్తూ వైద్యులు ఉత్సాహంగా గడిపారు. సంప్రదాయ వస్త్రధారణలో వైద్యులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఉమెన్స్ డాక్టర్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ స్వీటీ అనూప్, ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్. రావు, డాక్టర్ విజయేందర్ రెడ్డితో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ శోభ, డాక్టర్ అలీమ్, డాక్టర్ ఎం.ఎల్.ఎన్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల్లో ప్రతిబింబించిన సమాజ అవగాహన

## -బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష

### బీసీ జేఏసీ సంక్రాంతి ముగ్గుల పోటీలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,జనవరి 11:(ప్రజా జ్యోతి):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని,పెద్దపల్లి జిల్లాలోని మహిళా సోదరీమణుల్లో నూతన ఉత్సాహాన్ని,కళాత్మక స్ఫూర్తిని నింపేందుకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం రంగవల్లి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలకు పట్టణంలోని శాంతినగర్‌లోని గీతాంజలి మరియు సింధూర ఐటీఐ కళాశాల మైదానం వేదికైంది.ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష, గీతాంజలి స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీమతి రేపాల రజితతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి,పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. పెద్దపల్లి నలుమూలల నుంచి తరలివచ్చిన మహిళలు, విద్యార్థినులు సాంప్రదాయ ముగ్గులతో పాటు,అన్నదాత కష్టాలు, సైనికుల త్యాగాలు, మహిళా శక్తి వంటి సామాజిక సందేశాలను ప్రతిబింబిస్తూ అద్భుతమైన ముగ్గులను తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ మహిళలు సాంప్రదాయాలతో పాటు,సామాజిక అవగాహనను ప్రతిబింబించే అంశాలను ఎంచుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమం మహిళల్లో ఉత్సాహాన్ని నింపిందని,భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.అనంతరం విజేతలకు దాసరి ఉష,శ్రీమతి రేపాల రజిత బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్,వైస్ చైర్మన్ కొండి సతీష్,మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న,కన్వీనర్లు అబ్దుల్ మాలిక్,ఏ.అరుణతో పాటు స్థానిక యువజన బృందాలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైస్రాయి లాడ్జీలో యువకుడి ఆత్మహత్య



**హుజూరాబాద్, జనవరి 11, ప్రజా జ్యోతి :** పట్టణ సమీపంలోని కరీంనగర్ రోడ్డులో గల వైస్రాయి లాడ్జీలో యువకుడు ఆత్మహత్య పాల్పడ్డాడు. జయశకంర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం మందలూరి పల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ చిరంజీవి(30) అనే యువకుడు ప్రస్తుతం హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు కంపనీలో పని చేస్తుంటాడు. గత రెండు రోజుల క్రీతం హుజూరాబాద్ పట్టణానికి వచ్చి వైస్రాయి లాడ్జీలో గది అద్దెకు తీసుకోని ఉన్నాడు. హుజూరాబాద్ లో ఉన్న మిత్రులను కలిసి తిరిగి యదావిదిగా లాడ్జీ గదికి వచ్చేవాడు. అదివారం ఉదయం నుంచి ఫోన్ తీయకపోవడంతో సాయంత్రం మిత్రులు లాడ్జీకి వెళ్లి కిటికిలో నుండి చూడగా ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించారు. వెంటనే పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హుజూరాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు.

# సీఈవో సన్మానం కార్యక్రమం



**మేకార్తి దినపత్రిక,11 జనవరి ముస్తాబాద్:**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని యాదవ సంఘం భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మేకార్తి దినపత్రిక సీఈవో ఎం. శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మెంగని రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కేటీఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీసీ జాతీయ యూత్ ఉపాధ్యక్షుడు శీలం స్వామి పాల్గొని మాట్లాడారు.వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మేకార్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ కులానికి చెందిన వ్యక్తి ఈ స్థాయికి చేరుకొని పత్రికను నడిపించడం ఎంతో గర్వకారణమని, ఇది సమాజానికి మరింత సేవ చేయడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం, మున్నూరు కాపు సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



**మంథని, జనవరి 11 (ప్రజాజ్యోతి):** మంథని మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు చేయనున్నారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేసే పనులకు సంబంధించి అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లను చేశారు. కూచిరాజుపల్లి స్కూల్ వద్ద రూ. 4 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి అతిథి గృహానికి, ఆర్ అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి స్కూల్ వద్ద రూ. 60 లక్షలతో నిర్మించబోతున్న మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేయనున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి స్కూల్ వద్ద రూ.10 లక్షలతో కూచిరాజుపల్లి బస్టాండ్ రూ.10 లక్షలతో శ్రీరామ్ నగర్ బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి వద్ద రూ.30 లక్షలతో నిర్మించబోతున్న ఈద్గా నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. బోయిన్ పేట నుంచి గంగపురి మీదికి రూ.9 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.

పెద్దపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వద్ద నూతన కమ్యూనిటీ హాల్ వద్ద రూ. 20 లక్షలతో నిర్మించబోతున్న గంగాపురిలోని గౌతమి మేషన్ సంఘం తాపి మేస్త్రి సంఘం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఓడేడు రోడ్డు గంగాపురి వద్ద రూ.10 లక్షలతో నిర్మించబోతున్న బస్ స్టాండ్ కు భూమి పూజ, ఓడేడు రోడ్డు గంగాపురిలో రూ. 20 లక్షలతో నిర్మించే ఎస్సీ కమ్యూనిటీ హాల్, ఎంపీపీఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. రూ. 45 కోట్ల 15 లక్షల తో నిర్మించబోతున్న ఏటీసీ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ ల్యాండ్ విసిటింగ్ చేసి, రూ. 30 లక్షలతో నిర్మించబోతున్న మల్లెపూల పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాలకు సుందరీకరణ, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

పాత పెట్రోల్ బంక్ వద్ద రెటీనా పేయింట్ షో రూమ్ ఓపెనింగ్, సూరయ్యపల్లి రోడ్డు వద్ద రూ. 20 లక్షలతో నిర్మించబోతున్న ఖబరస్తాన్ కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్, రూ. 25 లక్షలతో నిర్మిచబోతున్న మధన పోచమ్మ దేవాలయం సుందరీకరణ, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాప మదన పోచమ్మ దేవాలయం పార్కు పక్కన పూసల సంఘం రూ.20 లక్షలు మేర సంఘం రూ. 20 లక్షలు. నాయి బ్రాహ్మణ సంఘం రూ.20 లక్షలు, కుమ్మరి సంఘం రూ.20 లక్షలు, స్వర్ణకారుల సంఘం రూ.20 లక్షల తో నిర్మించబోతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు.

గౌడ సంఘం ఎల్లమ్మ దేవాలయం వద్ద రూ.20 లక్షలతో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ వర్క్ కు,మంథని చౌరస్తాలో అంబేద్కర్ సంఘం భవనం నిర్మాణానికి శంకుస్థాపన, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ మంథని డివిజన్ ఓపెనింగ్ చేయనున్నారు. సివిల్ కోర్ట్ వద్ద రూ.50 లక్షలతో రిటైర్డ్ ఉద్యోగుల రీక్రియేషన్ క్లబ్ నిర్మాణానికి, పాత బిసి హాస్టల్ వద్ద రూ. 50 లక్షలతో మహిళా భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఎరుకలగూడెం హనుమాన్ దేవాలయం ఆర్ అండ్ బి రోడ్డు వద్ద రూ .189 లక్షలతో నిర్మిచబోతున్న ఎరుకలగూడెం రోడ్డు నుండి సి ఆర్ కె అపార్ట్మెంట్స్ /అయ్యప్ప టెంపుల్ వరకు, రూ. 20 లక్షలతో, హనుమాన్ దేవాలయం సుందరీకరణ నిర్మాణానికి రూ. 40 లక్షలతో అయ్యప్ప స్వామి దేవాలయంలో కమ్యూనిటి హాల్, రూ. 299లక్షలతో అయ్యగారి చెరువు నుండి విలోచవరం వరకు రోడ్డు పనులకు, వాటర్ ట్యాంక్ వద్ద రూ. 30 లక్షలతో బ్రాహ్మణ సంఘం తమ్మచెరువు కట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

పాత ఎక్సైజ్ ఆఫీసు లో మంథని డే కేర్ సెంటర్ సీనియర్ సిటిజన్ల కోసం హోమ్ ప్రారంభోత్సవం, 40 అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులు, 10 నూతన అంగన్వాడీ గదులకు శంకుస్థాపన,

శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయం సమీపంలో రూ. 40 లక్షలతో పద్మ శాలి సంఘ భవనం, రూ. 20 లక్షలతో బోయిన్ పేట

రోడ్డు ఆర్య వైశ్య సంఘం బ్యాలెన్స్ వర్క్, చిల్డ్రన్ పార్క్ ప్రక్కన రూ. 20 లక్షలతో రజక సంఘం కమ్యూనిటీ హాల్, రూ. 20 లక్షలతో బోయిన్ పేట లక్ష్మి దేవర దేవాలయం ముదిరాజ్ సంఘం కమ్యూనిటి హాల్ బ్యాలన్స్ వర్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రూ. 40 లక్షలతో కలింగరమ్మ వద్ద నిర్మించబోతున్న యాదవ సంఘం కమ్యూనిటి హాల్, విశ్వ బ్రాహ్మణ సంఘం ల్యాండ్ ప్రక్కన రూ.40 లక్షలతో విశ్వ బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుండి పోచమ్మవాడ వాడ రూ. 50 లక్షలతో నిర్మించబోతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. మంథని నృసింహా శివ కిరణ్ గార్డెన్ లో 1317 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ మంజూరు ఇండ్ల పత్రాలను, మంథని-28, ముత్తారం-42, రామగిరి-27, కమాన్ పూర్-24) మండలాలకు సంబంధించిన 125 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా పంపిణీచేయనున్నారు.

రావుల చెరువు కట్ట మహాలక్ష్మి దేవాలయం వద్ద రూ.10 లక్షలతో నిర్మించబోతున్న వినాయక మండపం, పోచమ్మ వాడ కమ్యూనిటి హాల్, వినాయక మండపం, రావుల చెరువు కట్ట, శ్రీ మహాలక్ష్మి ఆలయం వద్ద రూ. 10 లక్షలతో నిర్మించబోతున్న కమ్యూనిటి హాల్ నిర్మాణానికి రూ. 10 లక్షలతో నిర్మించబోతున్న చిన్నయ్య పెద్దయ్య కమ్యూనిటి హాల్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన కోసం భూమి పూజ చేయనున్నారు.

# ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు విజయవంతం



**మేడిపల్లి జనవరి 11 (ప్రజా జ్యోతి):** మేడిపల్లి మండల కేంద్రంలోని పివిఆర్ గార్డెన్లో ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. రెండు మండలాల ఆడపడుచులు పాల్గొన్నారు. పాల్గొన్న ఆడపడుచులు అందరికీ కన్సోలేషన్ బహుమతులు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అందించారు. ప్రత్యేక బహుమతులుగా మొదటి బహుమతి ఆషాడపు ప్రవంతి, రెండవ బహుమతి గుండేటి రవళి, మూడవ బహుమతి జుంబర్తి ప్రసన్న విజేతలను భీమారం ఎంపీడీవో నీరజ విజేతలుగా నిర్ణయించారు.మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి దంపతులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి సంక్రమించడంతో మకర సంక్రాంతిగా కొత్త వెలుగులతో సంక్రాంతి పండగను జరుపు కుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెసిడెంట్ ఏదులాపురం దయాకర్, గౌరవ అధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, ప్రెస్ క్లబ్ సభ్యులు, గ్రామ సర్పంచ్ మకిలి దాసు, ముఖ్య అతిథులు ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి దంపతులు, భీమారం మండల ఎంపీడీవో నీరజ, ఉమ్మడి కాంగ్రెస్ పార్టీల మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుగ్గిళ్ళ రమేష్, సర్పంచులు సట్టా భూమేష్, పెటెరి రోజా నాగరాజు, యాగండ్ల సంజన శ్రీనివాస్ గౌడ్, వేముల లింబాద్రి, ఉప సర్పంచ్ అర్జున్, చారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకవాగుకు కొత్త ఊపిరి

**- ఏళ్ల నాటి సమస్యపై తొలి అడుగు**

**- గ్రామస్తుల్లో పెరిగిన ఆశలు**

**- పల్లె అభివృద్ధికి సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి గట్టి ఆరంభం**





**కొడిమ్యాల,జనవరి 11,(ప్రజాజ్యోతి):** ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురై వర్షాకాలం వచ్చిందంటే కొడిమ్యాల మండల కేంద్ర ప్రజలను భయపెట్టిన చిలుకవాగు సమస్యకు పరిష్కార దిశగా కీలక అడుగు పడింది. సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే వాగు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి,పాలకవర్గం ఉద్దేశాన్ని స్పష్టంగా చాటారు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని చిలుక వాగు కొన్ని సంవత్సరాలుగా మురికితో నిండిపోయి, దుర్వాసనతో ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. వర్షాకాలంలో వరదనీరు ప్రవహించి, మిగతా కాలంలో మురుగు కాలువగా మారిన ఈ వాగు, స్థానిక ఆరోగ్యానికి ముప్పుగా మారింది.ఈ పరిస్థితిని మార్చేందుకు గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి నడుం బిగించారు.గ్రామస్థుల సహకారంతో చిలుక వాగు శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించాడు.వాగులో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ,పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు శ్రమదానం నిర్వహిస్తున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కూడా ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించారు. వాగు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వాగు పరిసరాల్లో వాకింగ్ ట్రాక్, లైటింగ్, పచ్చదనం వంటి సౌకర్యాలు కల్పించాలన్న దిశగా మార్పు చేపట్టనున్నట్లు తెలిపారు.నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే కీలక సమస్యపై దృష్టి సారించడాన్ని గ్రామస్తులు అభినందించారు.చిలుకవాగు పనులు పల్లె రూపురేఖలను మార్చే దిశగా ముందడుగుగా నిలుస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య గౌడ్,వార్డు సభ్యులు రమేష్,నాయకులు లింగాల అజయ్, సాయి,రంజిత్,శేఖర్,సన్నీ తదితరులు ఉన్నారు.చిలుకవాగు గ్రామానికి జీవనాధారంచిలుక వాగు మన గ్రామానికి జీవనాధారం.దీన్ని శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత.ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. -గడ్డం జీవన్ రెడ్డి సర్పంచ్ కొడిమ్యాల

# ఘనంగా బిజెపి నాయకులు పొన్నం నరేష్ జన్మదిన వేడుకలు

**ఎండపల్లి జనవరి 11, (ప్రజా జ్యోతి):** మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ,సీనియర్ నాయకులు పొన్నం నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలను గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అభిమానులు వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అభిమానులు సన్నిహితులు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**వేములవాడ, జనవరి, 11:ప్రజాజ్యోతి.**
ఆదివారం రోజున వేములవాడపట్టణం మార్కండేయనగర్ కాలనీలో ముగ్గుల పోటీలు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు గూడూరి.లక్ష్మి.మధుఆధ్వర్యంలోజరిగినవి. ఈ కార్యక్రమం లో మార్కండేయనగర్మహిళాలమణులుముగ్గులపోటీలోపాలుగోన్నారు.వారువేచిన,ముగ్గులునుపరిశీలించి,మొదటి,దితీయ,తృతీయ,బహుమతుల ుఅందజేశారు.ఇట్టికార్యక్రమంలోమార్కండేయనగర్కాలనీ మాజీ అధ్యక్షులుగూడూరి.దశరథం,కొక్కుల.శ్రీనివాస్,కొక్కులవేణుగోపాల్,మెకానిక్. భాస్కర్,కొండబత్తి వెంకటగిరి, ఆముదలా. కిషన్, దూసకృష్ణ, ఈగ. శ్రీనివాస్, తాటికొండ. శ్రీహరి, మహేష్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ము లేపుతున్న మొరం మాఫియా

**- యథేచ్ఛగా మొరం తరలింపు**

**- ఆదివారం అక్రమార్కులకు పండుగలా మొరం దందా**



**కథలాపూర్, జనవరి 11(ప్రజాజ్యోతి):**
గ్రామీణ ప్రాంతాల్లో మొరం మాఫియా ఆగడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. అనుమతులు లేకుండా విలువైన మొరం తవ్వి, అక్రమంగా తరలిస్తూ కోట్లాది రూపాయల వ్యాపారం సాగిస్తున్నారు. ఆదివారం దుంపేట శివారు ప్రాంతంలో వరద కాలువ నుండి మొరం తవ్వకాలు జరిపి, ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ తవ్వకాల వల్ల వ్యవసాయ భూములు నాశనం అవుతుండటంతో పాటు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. చెరువులు, వాగులు, ప్రభుత్వ భూములు కూడా మట్టి మాఫియా బారిన పడుతున్నాయి. స్థానికులు ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడంతోనే మొరం మాఫియా ఆగడాలు కొనసాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారుల మౌన సమ్మతి వల్లే అక్రమ వ్యాపారం నిర్బంధం లేకుండా సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. మొరం మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాల్లో పాల్గొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి, ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బాలలకు పతంగుల పంపిణీ

**వరంగల్ సిటీ, జనవరి 11(ప్రజాజ్యోతి):**
నగరంలోని శంభునిపేట 41వ డివిజన్ పరిధి విశ్వనాథ కాలనీలో కాలనీల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కర్నె రవీందర్ చిన్నపిల్లలకు పతంగులు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గత పదేళ్లుగా ప్రతి సంవత్సరం పండుగకు ముందే పిల్లలకు ఆనందాన్ని అందించే ఈ కార్యక్రమాన్ని ఆయన నిరంతరంగా నిర్వహిస్తున్నారు.

## కోరుట్ల 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కోరుతూ మహమ్మద్ అమెర్ దరఖాస్తు

**కుటుంబ రాజకీయ నేపథ్యన్ని వివరించిన అమెర్-పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర**

**కోరుట్లలో 19 వ వార్డ్ కాంగ్రెస్ టికెట్ రేసులో అమెర్-ప్రజాసేవే ధ్యేయంగా అమెర్**

**కాంగ్రెస్ టికెట్ కోసం రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కు దరఖాస్తు అందజేత**

**అమెర్ ఆశలు పార్టీ నిర్ణయంపై ఎదురుచూపు**







**కోరుట్ల, జనవరి 11 ప్రజాజ్యోతిః**
కోరుట్ల పట్టణంలో 19 వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ బిలాల్పురాకు చెందిన మహమ్మద్ అమెర్ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావుకు దరఖాస్తు ఫారం సమర్పించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ తరపున రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆశావహుల నుంచి వినతులు స్వీకరిస్తున్న సందర్భంగా ఆయన జువ్వాడి కృష్ణారావును కలుసుకుని తన అభ్యర్థిత్వంపై విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అమెర్ తన కుటుంబ రాజకీయ నేపథ్యన్ని వివరించారు. తన తండ్రి అన్వర్ గత 15 సంవత్సరాలుగా కోరుట్ల పట్టణంలోని 21వ వార్డు కౌన్సిలర్గా సేవలందిస్తూ ప్రజల్లో విశేషమైన గుర్తింపు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా తమ కుటుంబం ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీకి అంకితంగా పనిచేస్తోందని తెలిపారు.తాను కూడా గతంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న అనుభవం ఉందని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర పోషించానని అమెర్ తెలిపారు. 19వ వార్డులో ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండటంతో పాటు, స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు.తనకు అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పని చేస్తానని అన్నారు. పార్టీ అధిష్టానం తన అభ్యర్థిత్వాన్ని సానుకూలంగా పరిశీలించి అవకాశం కల్పిస్తుందనే ఆశాభావాన్ని మహమ్మద్ అమెర్ వ్యక్తం చేశారు.





## ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఆది శ్రీనివాస్

**సేవాలాల్,జగదాంబ గుడిలో పూజలు**

**పది ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం గిరిజన తాండలను పటించుకోలేదు**

**ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్**





**కోనరావుపేట:జనవరి.11 (ప్రజా జ్యోతి):**
ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఆది శ్రీనివాస్, సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించారు. కోనరావుపేట మండలం భూక్యారెడ్డి తండా గ్రామ సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.ఆయనను సర్పంచ్ నరేష్ నాయక్ శాలువా కప్పి పూల గుచ్ఛం అందజేశారు లంబాడిల సంస్కృతి నృత్యలతో మహిళలు నాట్యమాడుతూ ఆహ్వానించారు.గ్రామంలోని సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవారులకు పూజలు నిర్వహించగా విఫ్ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ నాయక్ ఆది శ్రీనివాస్ ను గ్రామ పాలక వర్గం, సన్మానించారు. అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన గిరిజన గ్రామ పంచాయితీలను కేసీఆర్ ప్రభుత్వం పటించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం,సిఎం రేవంత్ రెడ్డి గిరిజన నూతన గ్రామ పంచాయితీలను పక్క భవనాలు నిర్మించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఫాష, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండి అజీమ్ ఫాష, భాశెట్టి నాగరాజ్,ఉప సర్పంచ్ రాజు నాయక్,గిరిజన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.